ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, మహమ్మద్‌నగర్, పాల్వంచ, ఎల్లారెడ్డి, భిక్కనూరు

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

9963891967

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నిజామాబాద్ కామారెడ్డి
బుధవారం, ఏప్రిల్ 22, 2026





**ఆర్మూర్: ప్రజా జ్యోతి ఏప్రిల్ 21 :** ఉరిమి ఉరిమి మీద ఊరు మంగళం మీద పడ్డట్టు తయారైంది రైతన్నల పరిస్థితి. గత రెండు రోజులుగా వాతావరణం మేఘావృతమై ఉండడంతో పంట చేతికి వచ్చిన వరి రైతులు ఒకపక్క, మరోపక్క మొక్కజొన్న, నువ్వు రైతులు ఏ క్షణాన వడగండ్లు తమ ఆశలపై కడగండ్లు మిగులుస్తాయోనని కలవర పడుతున్నారు. ఈ సీజన్ లో నిజామాబాద్ జిల్లాలో ముఖ్యంగా వ్యవసాయంపై ఆధారపడిన ఆర్మూర్ డివిజన్ లోని వేల్పూరు , మోర్తాడ్, భీమ్గల్, కమ్మరపల్లి, ఏర్గట్ల, మెండోరా, బాల్కోండ,జక్రాన్ పల్లి , ఆలూర్, నందిపేట్, డొంకేశ్వర్ మండలాలలో రైతులు పెద్ద ఎత్తున వరి సాగును చేశారు. ఇప్పటికే వరి కోతలు కొన్ని గ్రామాలలో కొనసాగుతుండగా.. మరికొన్ని గ్రామాలలో పంట చేతికి వచ్చిన తరుణంలో కోతలకు సిద్ధంగా ఉంది. ఏకంగా గత వారం రోజుల్లో జిల్లాలో రెండుసార్లు కురిసిన వడగండ్ల వానతో నష్టపోయిన రైతులను చూసిన కర్షకులకు కంటిమీద కునుకు రావడం లేదు.




నిజామాబాద్ ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి
కొల్లాపూర్ నియోజక వర్గంలో కొల్లాపూర్ డిపో ఆర్టీసీ కార్మికుల సంఘాలు రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ కార్మికుల సమ్మె పిలుపు మేరకు కొల్లాపూర్ ఆర్టీసీ కార్మికుల సంఘాలు మద్దతు.ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం నుంచి ఎలాంటి కార్యాచరణ లేకపోవడంతో సమ్మె తథ్యమని స్పష్టమవుతున్నది. ఇదే జరిగితే మంగళవారం అర్ధరాత్రి నుంచే మొదటి డ్యూటీ బస్సులు డిపోలకే పరిమితం కానున్నాయి. ఈలోగా సమ్మెను నిరోధించేందుకు ప్రభుత్వం ఏవైనా చర్యలు చేపడితే తప్ప ఈ నెల 22 నుంచి సమ్మె యధాతథంగా కొనసాగుతుందని

## గుంతల రోడ్డుకు మోక్షం ఎప్పుడు?

- గత సంవత్సరం కురిసిన భారీ వర్షాలకు గుంతలు పడ్డ మర్కల్, తిర్మాన్ పల్లి రోడ్డు
- కంకర వేశారు వదిలేశారు
- నామమాత్రంగా ఆర్ అండ్ బి అధికారుల పర్యవేక్షణ
- మరమ్మత్తులు చేపట్టని అధికారులు



# మేఘమా.. కురవకే..

ఏ క్షణాన కమ్ముకున్న మేఘాలు వడగండ్ల వానను కురిపిస్తాయోనని దిగులు చెందుతున్నారు. ఒకవేళ భారీ వర్షాలు కురిస్తే చేతికి వచ్చిన వరి, మొక్కజొన్న, నువ్వు పంటలు నెల రాలిపోయే ప్రమాదం ఉంది. ఒక్కసారి ఎండలతో మండిపోయిన వాతావరణంలో రెండు రోజులుగా వాతావరణం మేఘావృతం కావడంతో వరి కోత యంత్రాలకు మార్కెట్లో డిమాండ్ విపరీతంగా పెరిగింది. సమయానికి వరి కోత యంత్రాలు దొరకక రైతులు బిక్కుబిక్కుమంటున్నారు. ఇదిలా ఉండగా ఓ పక్క రైతులను ప్రకృతి కలవర పెడుతుంటే.. మరోపక్క ప్రభుత్వం నుండి రావలసిన రైతు భరోసా డబ్బులు చేతికందక రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. దఫలు దఫలుగా రైతుల ఖాతాల్లోనికి భరోసా డబ్బులు జమ చేస్తున్నామని ఓ పక్క ప్రభుత్వం, మరోపక్క అధికారులు వెల్లడిస్తున్నప్పటికిని ఖాతాల్లోకి వచ్చే డబ్బులపై స్పష్టత లేక రైతులు అయోమయానికి గురవుతున్నారు. దీంతోపాటు కొనుగోలు కేంద్రాల్లో అధికారుల నిర్లక్ష్యం కూడా రైతుల పాలిట శాపంగా మారింది. అలాగే కల్లాల్లో దార పోసిన వరి ధాన్యం కుప్పలు.. భారీ వర్షం పడితే నానిపోయే ప్రమాదం



ఉంది. రోడ్డు పక్కన ఆరబోసిన వరి ధాన్యం సైతం కొట్టుకొని పోయి చేతికందకుండా కనుమరుగయ్యి పరిస్థితి కూడా ఉంది. దీంతో రైతన్నలు మేఘమా.. కురవకే... అంటు ఆకాశం వైపు చూస్తున్నారు.



## గుంతల రోడ్డుకు

# మోక్షం ఎప్పుడు?

సదాశివనగర్, ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి)

గత సంవత్సరం ఆగస్టు నెలలో కురిసిన భారీ వర్షాలకు సదాశివనగర్ మండలం లోని మర్కల్,తీర్మాన్ పల్లి గ్రామాల రోడ్డు గుంతలు పడగా రోడ్డు మరమ్మత్తులు చేపట్టేందుకు కంకర పోసారు వదిలేశారు కానీ నేటికీ రోడ్డు మనమ్మత్తులు చేపట్టకపోగా రెండు గ్రామాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. గ్రామాల ప్రజలే కాకుండా రామారెడ్డి మండలం ఇతర గ్రామాలకు వెళ్లే వాహన దారులు సైతం ఇదేమి రోడ్డు అంటూ మొండిపడుతున్నారు. గ్రామాల ప్రజలు జిల్లా కేంద్రానికి పలు పనులపై వెళ్లాలంటే రోడ్డు మార్గం సరిగ్గా లేక అవస్థలు పడుతున్నారు. మరమ్మత్తుల కోసం కంకర పోశారు వదిలేశారు. ఆర్ అండ్ బి అధికారులు నామమాత్రంగా పర్యవేక్షణ చేసి కంకర పోసి మధ్యలోనే



వదిలేశారు రెండు గ్రామాల ప్రజలకు ఈ రోడ్డు శాపంగా మారింది నేటికీ ఆర్ అండ్ బి అధికారులు కంకర పోసి వదిలేసారే తప్ప పూర్తిస్థాయిలో రోడ్డు మరమ్మతులు చేపట్టలేదు. అధికారులు స్పందించి రెండు గ్రామాల ప్రజలకు రోడ్డు మార్గం కల్పించే విధంగా కంకర పోసి వదిలేసిన రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలని మొండిపడుతున్నారు.

# సమ్మె బాట

ప్రభు త్వం నుంచి చర్చల ఊసే లేకపోవడంపై ఆర్టీసీ కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యల పరిష్కారానికి సీఎం చొరవ తీసుకోకపోతే కచ్చితంగా సమ్మె జరుగుతుందని తేల్చిచెప్తున్నారు.

నిరుడు మే 6న సమ్మెకు దిగనున్నట్టు ప్రకటించిన ఆర్టీసీ కార్మికులతో ప్రభు త్వం చర్చలు జరిపి, సమ్మెకు వెళ్లకుండా అడ్డుకున్నది. ఇప్పుడు ప్రభుత్వంలో ఎలాంటి చల నం లేకపోవడంతో సమ్మెకు వెళ్లడమే సరైన నిర్ణయమని ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ భావిస్తున్నది. సమ్మెకు వెళ్తున్న కార్మికులపై పలు డిపోల్లో అధికారులు ఇప్పటికే ఆంక్షలు విధించారు. ఆ ఆంక్షలకు వెరవకుండా సమ్మెకు తరలిరావాలని కార్మికులకు జేఏసీ పిలుపునిచ్చింది. కార్మికులు ఐక్యతతో గట్టిగా పోడాడితే ఆర్టీసీలో ఇదే చివరి సమ్మె అవుతుందని జేఏసీ నేతలు చెప్తున్నారు. తమతో ప్రభుత్వం ఎలాంటి చర్చలు జరుపకపోతే మంగళవారం అర్ధరాత్రి నుంచే బస్సులు డిపోల్లో ఆగిపోతాయని, బుధవారం ఉద యం నుంచే సమ్మె పూర్తిస్థాయిలో ప్రారంభమవుతుందని చెప్తున్నారు.ముఖ్యమంత్రిపైనే భారం

ఆర్టీసీ కార్మిక సంఘాలు ఇచ్చిన సమ్మె పిలుపుపై యాజమాన్యం పూర్తిగా చేతులెత్తేసే దిశ గా అడుగులు వేస్తున్నది. అందులో భాగంగా సమ్మె డిమాండ్లతో తమకు ఎలాంటి సం బంధం లేదని లేబర్ కమిషన్‌కు పంపిన లేఖలో స్పష్టం చేసింది. దీంతో సీఎం నేరుగా రంగంలోకి దిగితే తప్ప తమ సమస్యలకు పరిష్కారం లభించదని కార్మికులు భావిస్తున్నా రు.మంగళవారం సాయంత్రంలోగా తమ నాయకులను ప్రభుత్వం చర్చలకు పిలువకపోతే సమ్మె తథ్యమని స్పష్టం చేస్తున్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంతోపాటు కార్మిక సంఘాలపై నిషేధం ఎత్తివేయాలని, గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలన్న ప్రధాన డిమాండ్లు మినహా మిగతా డిమాండ్లను పరిష్కరించేందుకు ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యం సుముఖంగా ఉన్నట్టు తెలుస్తున్నది. కానీ, ప్రధాన డిమాండ్లను పరిష్కరించకుండా ఆర్టీసీ కార్మికుల సమ్మెను నిరోధించడం ఎలాగన్న దానిపై తర్జన భర్జన కొనసాగుతున్నది.

సమ్మెకు కలిసి వస్తామన్న ఇతర సంఘాలు

దీర్ఘకాలం నుంచి అపరిష్కృతంగా ఉన్న ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వానికి ఎన్నో వినతులు సమర్పించినా స్పందన లేకపోవడంతో తాము సైతం సమ్మెకు కలిసి వస్తామని జేఏసీలో లేని కార్మిక సంఘాల నేతలు ప్రకటించారు. ఈ మేరకు సోమవారం మీడియా సమావేశం నిర్వహించి, తమ కార్యాచరణ ప్రకటించారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంతోపాటు యూనియన్ల పునరుద్ధరించాలని, 2021, 2025 వేతన సవరణ, 2017 పీఆర్సీ బకాయిలు, రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు సహా అన్ని సమస్యలను మంగళవారం మధ్యాహ్నంలోగా పరిష్కరించాలని ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేశారు. లేనిపక్షంలో 22 నుంచి జరిగే సమ్మెకు తాము కూడా సిద్ధంగా ఉన్నామని ఆర్టీసీ కొల్లాపూర్ కార్మికుల సంఘాలు స్పష్టంచేశారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన హౌసింగ్ ఏఈ



**కామారెడ్డి రూరల్ ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను హౌసింగ్ ఏఈ రాము పరిశీలించారు. ఈ సందర్భంగా ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి, పనులు నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన సదుపాయాలు కల్పించాలని తెలిపారు.గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్ మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ గృహ పథకం ద్వారా పేదలకు ఇళ్లు నిర్మించడం ఒక గొప్ప అవకాశం అని, ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పనులను నిర్దిష్ట గడువులో పూర్తి చేయడానికి అందరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కల్పన, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

# బీబీపేట పాఠశాల సందర్శించిన మాజీ రిటైర్డ్ ఐ ఏ ఎస్ అధికారి



**బీబీపేట్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 21**

బీబీపేట మండల కేంద్రంలోనీ తిమ్మయ్యగారి సుశీల నారాయణరెడ్డి జిల్లా పరిషత్ (ఖాచీ=) ఉన్నత పాఠశాలను రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, మాజీ టీఎస్పీఎస్సీ చైర్మన్ శ్రీ బి.జనార్ధన్ రెడ్డి సందర్శించడం జరిగింది.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఆధునిక సౌకర్యాలతో పాఠశాల భవనాన్ని నిర్మించి, విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్న దాత తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాలలో అమలవుతున్న వివిధ విద్యా కార్యక్రమాలు, సదుపాయాలను పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ దాత శ్రీ తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# దోమల సమస్యకు తక్షణ పరిష్కారం

## -పిచికారి చేయించిన సర్పంచ్

**సదాశివనగర్, ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి)**

సదాశివనగర్ మండలం అమర్లబండ గ్రామంలో దోమల సమస్యను పరిష్కరించేందుకు దోమల మందు పిచికారి చేయించిన సర్పంచ్ బాలరాజు. సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో దోమలు ఎక్కువ కావడం వల్ల దోమలు ఇబ్బంది పెడుతున్న అంశాన్ని తెలుసుకొని చిన్నపిల్లలు పెద్దలు రోగాల బారిన పడకుండా గ్రామంలో వాడ వాడ లో పిచికారి చేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాలకవర్గం సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**కామారెడ్డి రూరల్, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి):**
కామారెడ్డి మండలం కేంద్రంలోని ఇస్రోజీవాడి, గర్గుల్ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి పథకం కింద చెక్కులను ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిపిఓ రవి పాల్గొని ప్రతి లబ్ధిదారుకు రూ.1 లక్ష 16 రూపాయలు విలువైన చెక్కులను అందించారు.మొత్తం ఐదు మందికి చెక్కులు పంపిణీ చేయగా, గర్గుల్ గ్రామానికి చెందిన ఇద్దరు, ఇస్రోజీవాడి గ్రామానికి చెందిన ముగ్గురు లబ్ధిదారులు ప్రయోజనం పొందారు. గాండ్ల సంతోషి, గాండ్ల లక్ష్మి, పత్రి చేమంత చెక్కులను స్వీకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా పేద కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గుతూ, వారి కుమార్తెల వివాహాలకు సహాయం అందుతోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ ఆ డ్రైవ్ తనిఖీలు ప్రమాదాల నివారణకు కఠిన చర్యలు

**- మద్యం మత్తులో వాహనం నడిపితే జైలుకే: జిల్లాలో 80 మందిపై కోర్ట్ శిక్షలు, 1.22 లక్షల జరిమానా**
**- జిల్లా ఎస్పీ యం రాజేష్ చంద్ర,**

**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 21. (ప్రజాజ్యోతి)**


కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన డ్రంక్ ఆ డ్రైవ్ తనిఖీలలో మొత్తం 80 కేసులు నమోదు చేయబడినవి. జిల్లా పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లలో ఈ తనిఖీలు కఠినంగా నిర్వహించబడ్డాయి. డ్రంక్ ఆ డ్రైవ్‌కు పాల్పడిన వారిని కోర్టులో హాజరుపరచగా, కోర్టు ద్వారా మొత్తం ?1,22,400/- జరిమానా విధించబడింది. అలాగే ఆరుగురికి రెండు రోజుల జైలు శిక్ష విధించబడింది. మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల జరిగే రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు జిల్లా పోలీస్ శాఖ కఠిన చర్యలు చేపడుతోంది. ప్రజల్లో అవగాహన పెంచడం, బాధ్యతారాహిత్యపు డ్రైవింగ్‌ను నియంత్రించడం ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల డ్రైవర్ నిర్ణయ సామర్థ్యం తగ్గి, తన ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా ప్రమాదంలో పడేస్తుందని ఆయన పేర్కొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, "మద్యం సేవించి వాహనం నడపడం చట్టరీత్యా నేరమే కాకుండా, అది ప్రాణాంతక నిర్ణయం, ఒక్కరి నిర్లక్ష్యం, ఒక కుటుంబాన్ని రోడ్డున పడేస్తుంది" అని స్పష్టం చేశారు. అలాగే, "మీ కుటుంబం మీ కోసం ఎదురుచూస్తోంది. మీరే వారి బలం. క్షణికానందం కోసం మద్యం సేవించి వారి జీవితాలను చీకటిలోకి నెట్టకండి" అని ప్రజలకు పిలుపునిచ్చారు. డ్రంక్ ఆ డ్రైవ్‌కు దూరంగా ఉండటం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, ప్రజల భద్రతే లక్ష్యంగా జిల్లాలో తనిఖీలు మరింత కఠినంగా కొనసాగుతాయని, నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# నేడు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక

**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్21(ప్రజాజ్యోతి);**
నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని బంజారా సబ్ స్టేషన్ లో బుధవారం విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు ఎల్లారెడ్డి డిఈ విజయ్ సారథి మంగళవారం ఒక్రపకటనలో తెలిపారు.బంజారా సబ్ స్టేషన్ లో ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి టీజీఎన్‌పీడీసీఎల్ చైర్మన్ ఎరుకల నారాయణ,మెంబర్ టెక్నికల్ రామకృష్ణ, మెంబర్ ఫైనాన్స్ సత్యనారాయణ,ఇండిపెండెంట్ మెంబర్ రాజాగౌడ్ హాజరవుతున్నట్లు తెలిపారు.కావున ఎల్లారెడ్డి ,నాగిరెడ్డిపేట్ మండలంలోని విద్యుత్ వినియోగదారులు ఏవైనా ఇబ్బందులు ఉంటే ఫిర్యాదులు అందించవచ్చని తెలిపారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## కాలభైరవ స్వామికి 101 రకాల పండ్లతో పూజలు

**కామారెడ్డి ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి)**



రామారెడ్డి మండల కేంద్రంలోని ఈసన్నపల్లి రామారెడ్డి గ్రామాలలో కొలువై ఉన్న శ్రీ దక్షిణ కాశీగా పిలవబడుతున్న శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో ఘనంగా సింధూర పూజలు నిర్వహించి తదుపరి వైశాఖమాసం సందర్భంగా స్వామివారికి 111 రకాల పండ్లు ఫలాలచే అలంకరణ చేసి స్వామివారికి సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు అనంతరం భక్తులకు మహా అన్నప్రసాదాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ప్రభుత్వ, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, ఆలయ పూజారి శ్రీనివాస్ శర్మ, మణిశర్మ, అసిస్టెంట్ నాగరాజు, భరత్, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినికి సన్మానం



**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్21(ప్రజాజ్యోతి);**

ఇటీవల వెలువడిన ఇంటర్ ఫలితాల్లో మంచి మార్కులు సాధించి,మండల్ టాపర్ గా నిలిచినా విద్యార్థిని హారికను ఎస్ఐ భార్గవ్ గౌడ్ మంగళవారం సన్మానించారు.ఈ సందర్భంగా మాల్తుమ్మెద తండాకు చెందిన హారిక మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించి పరీక్షా ఫలితాల్లో 970 మార్కులు సాధించింది. కాగా పూరి గుడిసెలో నివసిస్తూ,నిరుపేద కుటుంబం నుంచి వచ్చి, చదువుకోవాలనే పట్టుదలతో మండలంలోనే టాపర్‌గా నిలిచిన హారికను పోలీస్ సిబ్బంది అభినందించారు.ఆమెకు ఉద్యోగం వచ్చే వరకు చదువు సంబంధిత ఖర్చులను తాను భరిస్తానని ఎస్ఐ తెలిపారు. ప్రస్తుతం ఎంట్రన్స్ పరీక్షలకు అప్లై చేసుకోవడానికి రూ. 3000 నగదు అందజేయడం జరిగిందని ఎస్సై తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఖాళీ కుర్చీలే సాక్ష్యం

## బోధన్ అధికారుల బాధ్యతరాహిత్యం..




**ప్రజా జ్యోతి బోధన్ ఏప్రిల్ 21...**
ప్రభుత్వ కార్యాలయాలు ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఉన్నాయా లేక అధికారుల ఇష్ట రాజ్యానికి నిలయమా బోధన్ నీటిపారుదల శాఖ కార్యాలయం తీరును చూస్తుంటే అర్థమవుతుంది ఉదయం10.30. గంటలకు విధుల్లో ఉండాల్సిన ఉద్యోగులు గత రెండు మూడు రోజులుగా ఈ తంతు కొనసాగుతున్నడంతో దూర ప్రాంతాల నుండి పని నిమిత్తం వచ్చే ప్రజలు. రైతులు కార్యాలయం బయట పడిగాపులు కాస్తున్నారు చూసిచూసి నిరాశతో వెన్ను తిరుగుతున్నారు జీతాలు తీసుకోవడంలో ఉన్న శ్రద్ధ విధులకు రావడం తెలియదా అని బాధితులు మండిపడుతున్నారు ఇప్పటికైనా జిల్లా అధికారుల నిమ్మకు నీరే తుతున్నట్లు వ్యవహరించడం ఈ సమయపాలన పాటించని వారిపై కట్టమరచి చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆందోళన చెందుతున్నారు

## ముగిసిన ఆరోగ్య వైద్య శిబిరం



**ముప్కాల్ 21 ప్రజా జ్యోతి :**
ముప్కాల్ మండలం వేంపల్లి గ్రామంలో గత కొన్నిరోజులుగా కొనసాగుతున్న వైద్య ఆరోగ్య శిబిరం మంగళవారం రోజుతో ముగిసిందని సర్పంచ్ మహేష్ యాదవ్ తెలిపారు. ముగింపు కార్యక్రమంలో భాగంగా ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో స్థానిక గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చెక్ డ్యామ్ మర్మాత్తుల కోసమే ఎమ్మెల్యే భూపతిరెడ్డిని కలిసిన గడ్కోలు గ్రామస్తులు


**సిరికొండ ( ప్రజా జ్యోతి ) ఏప్రిల్ 21**
సిరికొండ మండలంలో గడ్కోల్ గ్రామంలో గత సంవత్సరంఆగస్టులో కురిసిన భారీ వర్షాలకు గ్రామంలో ఎల్లమ్మ మఠ్రి వద్ద ఉన్న చెక్ డ్యామ్ పాక్షికంగా ధ్వంసం అవడంతో చెక్ డ్యాము పక్కనున్న పంట పొలాలపై నుండి కప్పల వాగు ప్రవహించడం వల్ల మా పంట పొలాలకు నష్టం జరుగుతుందని డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి తో కలిసి చెక్ డ్యాం మరమ్మతులు చేయించాలని మా పంటలను రక్షించాలని ఎమ్మెల్యేకు విన్నవించారుఈ కార్యక్రమంలో. మంగళ శివ, పెల్లి రాములు, కట్ట పెద్ద గంగారం, తలారి గంగాధర్, నిమ్మల దేవరాజ్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు



# ఎలాంటి తప్పిదాలు లేకుండా జనగణన చేయాలి

### -జిల్లా విద్యాధికారి రాజు

నాగిరెడ్డిపేట్,ఏప్రిల్21(ప్రజాజ్యోతి);
జనగణన ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలని జిల్లా విద్యాధికారి రాజు అధికారులను ఆదేశించారు.మంగళవారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో నిర్వహిస్తున్న ఎన్యూమరేటర్ల శిక్షణ కార్యక్రమానికి హాజరై పలు సలహాలు సూచనలు చేసారు.జనగణన- 2027 లో భాగంగా అధికారులు ఎలాంటి పొరపాట్లు లేకుండా బాధ్యతాయుతంగా పని చేయాలని,ప్రతీ ఇంటిని ఖచ్చితంగా గుర్తించి గృహాల వివరాలను జాగ్రత్తగా నమోదు చేయాలని  సూచించారు..శిక్షణలో ఉన్న ప్రతి ఒక్కరు సెల్ఫ్ ఎన్యుమరేట్ చేసుకొని,సెల్ఫ్ ఎన్యుమరేట్ పై ప్రజలకు అవగహన కల్పించి సెల్ఫ్ ఎన్యుమరేట్లను నమోదు చేయాలనీ సూచించారు.ఈ నెల 24 నుంచి జూన్ 11 వరకు వేసవి సెలవులు ఉండడంతో  మండలంలోని అన్ని పాఠశాలల్లో అన్ని పరికరాలు,వస్తువులు జాగ్రత్తగా ఉండేలా ప్రధానోపాధ్యాయులతో పాటు గ్రామాల్లోని ఉపాధ్యాయులు ప్రత్యేక ధ్రుష్టి సారించాలని తెలిపారు.ఈ నెల 23 పాఠశాలకు చివరి దినం సందర్భంగా



పాఠశాలలోని 1-9 తరగతి చదువుతున్న విద్యార్థులు ఫలితాలు ప్రకటించి అనంతరం తల్లితండ్రుల సమావేశం నిర్వహించి ప్రగతి పత్రాలు అందజేయాలని ప్రధానోపాధ్యాయులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ మహేందర్ కుమార్,ఎంపీఎస్ఓ స్వాతి,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# జూదం జీవితాలను చిన్నాభిన్నం చేస్తుంది

## అక్రమ పేకాటపై పోలీసుల ఉక్కుపాదం

**- మాచారెడ్డి, కామారెడ్డి పరిధిలో పేకాట స్థావరాలపై దాడులు:**
**- 9 మంది అరెస్ట్, నగదు మరియు వాహనాల స్వాధీనం**
**- జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర,**

**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 21. (ప్రజాజ్యోతి)**

జిల్లాలో జూదం, పేకాట వంటి అక్రమ సామాజిక రుగ్మతలను రూపుమాపడమే లక్ష్యంగా పోలీస్ యంత్రాంగం నిరంతర నిఘా కొనసాగిస్తోంది. ఈ క్రమంలో, మంగళవారం జిల్లాలోని రెండు వేర్వేరు ప్రాంతాల్లో విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు మెరుపు దాడులు నిర్వహించి మొత్తం 9 మంది పేకాటగాళ్లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి నగదుతో పాటు మొబైల్ ఫోన్లు మరియు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు అని జిల్లా ఎస్పీ  యం.రాజేష్ చంద్ర, తెలిపారు.
మాచారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని చుక్కాపూర్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్న నలుగురిని పట్టుకొని, వారి వద్ద నుండి రూ. 3,750 నగదు, 4 మొబైల్ ఫోన్లు మరియు ఒక బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు.అదేవిధంగా, కామారెడ్డి పట్టణంలోని ఇంద్రానగర్ కాలనీలో నిర్వహించిన తనిఖీల్లో ఐదుగురిని అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి రూ. 7,590 నగదు, 5 మొబైల్ ఫోన్లు మరియు ఒక ఆటోను సీజ్ చేయడం జరిగింది. ఈ రెండు ఘటనలపై



సంబంధిత పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేయబడ్డాయి.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ  మాట్లాడుతూ:"జూదం అనేది కేవలం ఒక ఆట కాదు, అది ఒక వ్యసనం. క్షణికమైన లాభం కోసం ఆశపడి కష్టార్జితాన్ని కోల్పోవడమే కాకుండా, మీపై ఆధారపడిన కుటుంబాలను కష్టాల్లోకి నెట్టవద్దు. పేకాట ఆడుతూ పట్టుబడితే చట్టపరమైన చర్యలు తప్పవు" అని హెచ్చరించారు.గౌరవప్రదమైన సమాజంలో జూదానికి చోటు లేదని, అక్రమ సంపాదన కోసం అడ్డదారులు తొక్కితే జైలు శిక్షలు ఎదుర్కోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు.జిల్లాలో ఎక్కడైనా అక్రమ పేకాట, జూదం లేదా ఇతర అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిసిన పక్షంలో వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ  ప్రజలకు విజ్ఞప్తి చేశారు.
"సమాచారం అందించిన వారి వివరాలను అత్యంత గోప్యంగాశీ ఉంచుతాము" అని హామీ ఇచ్చారు.

# ముందస్తు బడి బాటపై దృష్టి..

### పాఠశాలలు, అంగన్వాడీల పరిశీలించిన ఎం ఈ ఓ శ్రీహరి



**గాంధారి, ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి):**
ముందస్తు బడి బాట కార్యక్రమంలో భాగంగా మండల విద్యాశాఖాధికారి శ్రీహరి మంగళవారం గాంధారి మండలంలోని సీతాయిపల్లి గ్రామంలో పాఠశాలలు మరియు అంగన్వాడీ కేంద్రాలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వచ్చే విద్యా సంవత్సరం నుండి అంగన్వాడీ కేంద్రాల్లో 5ం పూర్తి చేసి 6 సంవత్సరాలు నిండిన పిల్లలను సమీప ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. అలాగే ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులను, ప్రాథమికోన్నత పాఠశాలల్లో 7వ లేదా 8వ తరగతి పూర్తి చేసిన వారిని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో నమోదు చేసి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఇక ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు అన్ని ఈ విద్యా సంవత్సరం చివరి పనిదినమైన ఈ నెల 23న తప్పనిసరిగా పేరెంట్-టీచర్ సమావేశాలు నిర్వహించి, విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డులను అందజేయాలని సూచించారు.పరీక్షలు పూర్తవడంతో పాఠశాలల్లో విద్యార్థులు ఆటపాటలతో ఆనందంగా గడుపుతూ కనిపించారు.
21,021



## ఏఎస్పీ చైతన్య రెడ్డికి సన్మానం



**కామారెడ్డి టౌన్ ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి)**
కామారెడ్డి జిల్లాలో గత 15 నెలలుగా అదనపు పోలీసు అధికారి ఏఎస్పీ గా విధులు నిర్వహించిన చైతన్య రెడ్డి బదిలీలో భాగంగా సంగారెడ్డి జిల్లాకు ఏఎస్పీగా వెళ్తున్న సందర్భంగా కామారెడ్డి సీనియర్ జర్నలిస్ట్ హరీష్ చిన్న సన్మానించారు.ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు హరీష్ శాలువా కప్పి సత్కరించారు.ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లాలో చైతన్య రెడ్డి తన పదవీ కాలంలో సమర్థవంతంగా విధులు నిర్వహించి, పేద ప్రజలకు సమన్యాయం అందించి  ప్రజల ప్రశంసలు పొందారని తెలిపారు.
సంగారెడ్డి జిల్లాలో మంచి సేవలు అందించాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు, స్నేహితులు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గురుకుల కళాశాలలో ఇంటర్ డిగ్రీ దరఖాస్తుల ఆహ్వానం



**బీబీపేట్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 21**
బిబిపేట మండలంలోని మహాత్మ జ్యోతిబాపూ లే పాఠశాల ప్రిన్సిపల్ గోపీచంద్ రాథోడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్ పూర్తయిన విద్యార్థులు, మరియు 10వ తరగతి పూర్తయిన విద్యార్థులు మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల కళాశాలలో చదువుకోవడం కోసం దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఇట్టి కళాశాలలో ఉచితమైన భోజనము, దుస్తులు, నోట్ బుక్స్ ఇతర మౌలిక వసతులు కల్పిస్తూ ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం సకల వసతులతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తుందని అందులో చదువుకోవడం కోసం విద్యార్థులు ఆన్లైన్లో తప్పనిసరి దరఖాస్తు చేసుకొని సీట్లు పొంది గురుకుల పాఠశాలలో విద్యను అభ్యసించేలా ప్రోత్సహించాలని ఈ సందర్భంగా వారు విద్యార్థుల తల్లిదండ్రులను కోరుతూ విజ్ఞప్తి చేశారు.

## ఎమ్మెల్యేను కలిసిన పలువురు నేతలు

**రామారెడ్డి ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి)**
రామారెడ్డి మండల కేంద్రంలోని గొల్లపల్లి సర్పంచ్ అటికల కిషన్ యాదవ్, కన్నాపూర్ సర్పంచ్ గొల్ల మహేష్, కన్నాపూర్ కాంగ్రెస్ అధ్యక్షుడు కుమ్మరి బిక్షపతి తదితరులు మంగళవారం స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ రావు ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని తెలిపారు.



## లబన సమాజ్ ఐక్యత అమోఘం- కమల్ దీప్ సింగ్ మహారాజ్

**-గుర్జల్ తాండాలో ఘనంగా 'నంగారా' పూజలు**

**-మహారాష్ట్ర, పంజాబ్ మహారాజ్ లకు ఘన సన్మానం**


**గాంధారి, ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి)**

తెలంగాణలో లబన సమాజ్ ప్రదర్శిస్తున్న ఐక్యత, ఆతిథ్యం తన జీవితంలో మరువలేనిదిగా నిలిచిందని పంజాబ్‌కు చెందిన కమల్ దీప్ సింగ్ మహారాజ్ తెలిపారు. మంగళవారం గాంధారి మండలం గుర్జల్ తాండాలో లబన సమాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తి పారవశ్యంతో సాగాయి.పంజాబ్ రాష్ట్రంలోని కర్తార్ పూర్ ప్రాంతానికి చెందిన గురు అర్జున్ సింగ్ గురు సాహెబ్ మహారాజ్ గాది పీఠాధిపతి కమల్ దీప్ సింగ్ మహారాజ్, మహారాష్ట్రలోని చంద్రపూర్ నుంచి విచ్చేసిన భాగ్‌చంద్ మహారాజ్ సమక్షంలో కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర లబన సమాజ్ అధ్యక్షుడు తాన్ సింగ్ నాయక్ ఆధ్వర్యంలో గురు సాహెబ్‌కు బెల్లం ప్రసాదంతో అర్దాస్ నిర్వహించి, అనంతరం ప్రత్యేకంగా 'నంగారా' పూజలు చేశారు. గురువులు స్వయంగా నంగారా వాయించి భక్తుల్లో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన విశిష్ట అతిథులైన కమల్ దీప్ సింగ్ మహారాజ్,



భాగ్‌చంద్ మహారాజ్‌లను తాన్ సింగ్ నాయక్, ఆయన సోదరులు ఉదల్ సింగ్, జైత్రం, శంకర్ తదితరులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అమర్ సింగ్ నాయక్, చందా నాయక్, దశరత్ నాయక్, జగదీష్ నాయక్, రాతిరామ్ నాయక్, ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు అమర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. గుర్జల్ తాండా మరియు పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**మాచారెడ్డి ఏప్రిల్ 21.(ప్రజాజ్యోతి)**

మాచారెడ్డి మండల కేంద్రం గజ్యానాయక్ తాండ రైతు వేదిక లో మండల పరిధిలోని వివిధ గ్రామాల కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ లబ్ది దారులకి చెక్కులను పంపిణి చేసిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ సరళ, డిప్యూటీ తాసిల్దార్ బిక్షపతి, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# గూడెం గ్రామంలో అభివృద్ధి పనుల జోరు

**సీసీ రోడ్డు నిర్మాణం -- ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన**

**కామారెడ్డి రూరల్ 21 ఏప్రిల్ ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం గూడెం గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయి. గ్రామంలో జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను కామారెడ్డి మండల ఎంపీవో త్రివేద్ స్వయంగా పరిశీలించి పనుల నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. రహదారి నిర్మాణంలో ఎలాంటి లోపాలు లేకుండా, ప్రజలకు దీర్ఘకాల ప్రయోజనం కలిగే విధంగా పనులు చేపట్టాలని సంబంధిత సిబ్బందికి స్పష్టమైన సూచనలు ఇచ్చారు. గ్రామ ప్రజల రాకపోకలకు ఈ రోడ్డు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ యాదగిరి గౌడ్ మాట్లాడుతూ, గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి దిశగా పలు పనులు చేపడుతున్నామని, ప్రభుత్వం అందిస్తున్న నిధులను సమర్థంగా వినియోగిస్తూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రహదారులు, తాగునీటి సదుపాయాలు, ఇండ్ల నిర్మాణం వంటి పనులను ప్రాధాన్యతగా తీసుకుంటున్నామని అన్నారు.అనంతరం ఎంపీవో త్రివేద్ గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను కూడా పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి, ఇండ్ల నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేసుకునేలా సూచనలు ఇచ్చారు. ప్రభుత్వం అందిస్తున్న గృహ పథకం ద్వారా పేద కుటుంబాలకు శాశ్వత నివాస సౌకర్యం కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు. నిర్మాణ పనుల్లో నాణ్యతకు ఎలాంటి రాజీ పడకూడదని, అవసరమైన సాంకేతిక మార్గదర్శకాలను పాటించాలని అధికారులకు ఆదేశించారు.గ్రామ పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, లబ్ధిదారులు మరియు గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధి కోసం అందరూ కలిసి పని చేయాలని, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని అధికారులు పిలుపునిచ్చారు.

## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**సదాశివనగర్, ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి)**

మండలంలోని తీర్మాన్ పల్లి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ లాల్ సింగ్, ఉప సర్పంచ్ మారా రమేష్ రెడ్డి. ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి దళారులకు అమ్ముకొని మోసపోవద్దు అన్నారు. ఉప సర్పంచ్ మాట్లాడుతూ ధనారులను నమ్మి దళారుల చేతకు ధాన్యం పోకుండా రైతులు మోసపోకుండా ఉండేందుకే మన గ్రామంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రం ను ఉపయోగించుకోవాలన్నారు. దళారుల దగ్గరకు వెళ్లి మోసపోకుండా యధావిధిగా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది రైతులు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గం సభ్యులు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**-2026-27 మొదటి సంవత్సరం కు దరఖాస్తుల ప్రారంభం**

**-దోస్త్ ఆన్లైన్ ఐడి నెంబర్ తో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ వెల్లడి**

**సదాశివనగర్, ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి)**

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ కళాశాల కామారెడ్డి (మర్కల్) 2026-27 మొదటి విద్య సంవత్సరానికి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. శోభారాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పూర్తయిన బాలికలు 2026-27 డిగ్రీ దోస్త్ ఆన్లైన్ చేసుకున్న తర్వాత దోస్త్ ఐడి నెంబర్ తో కళాశాలలో సంప్రదించాలన్నారు. కళాశాల ప్రథమ సంవత్సరంలో అందుబాటులో ఉన్న కోర్సులు బీఎస్సీ (ఎంపీసీఎస్) బీఎస్సీ (ఎంపీసీ) బిఎస్సి (ఎమ్మెస్సీఎస్) బీఎస్సీ (బి జెడ్ సి) బిఎస్సి (ఎం బి జెడ్ సి) బీకాం (జనరల్) బీకాం (సీఏ) బి ఏ (హెచ్ ఈ పి) కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. కళాశాలలో అడ్మిషన్స్ కొరకు సంప్రదించే విద్యార్థులు తల్లిదండ్రులు ఇంటర్మీడియట్ ఆన్లైన్ మెమో, ఎస్ఎస్సి మెమో, క్యాస్ట్,ఇన్కమ్ సర్టిఫికెట్,5 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు స్టడీ బోనఫైడ్ సర్టిఫికెట్స్ ఆధార్ కార్డు రెండు సెట్ల జిరాక్స్ కాపీలతో కళాశాల సమయంలో దరఖాస్తు చేసుకోవలసిందిగా ప్రిన్సిపల్ తెలిపారు.

## క్రీడా మైదాన ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే మదన్ మోహన్ కు ఆహ్వానం

**గాంధారి, ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన క్రీడా మైదాన ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావును క్రీడల అభివృద్ధి కమిటీ ప్రతినిధులు ఆహ్వానించారు.మంగళవారం ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన కమిటీ సభ్యులు, ఈ నెల 23వ తేదీన నిర్వహించనున్న ప్రారంభోత్సవ కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను అందజేశారు. గ్రామీణ ప్రాంత యువ క్రీడాకారుల ప్రతిభను వెలికితీసి, వారికి మెరుగైన అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ... క్రీడల ప్రోత్సాహానికి ఈ మైదానం కీలకంగా మారుతుందని, ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభిస్తే క్రీడాకారులకు మరింత ఉత్సాహం కలుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో క్రీడల అభివృద్ధి కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన ఎంపీడీవో



**సదాశివనగర్,ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి)**

సదాశివనగర్ మండలం కుప్రియల్ గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను మండల ప్రజా పరిషత్ అధికారి సంతోష్ కుమార్. పరిశీలించారు. ఈ సందర్భంగా ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి, పనులు నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన సదుపాయాలు కల్పించాలని తెలిపారు.గ్రామ సర్పంచ్ రాజమణి-సాయిలు మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ గృహ పథకం ద్వారా పేదలకు ఇళ్లు నిర్మించడం ఒక గొప్ప అవకాశం అని, ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పనులను నిర్దిష్ట గడువులో పూర్తి చేయడానికి అందరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి గణేష్. గ్రామ పెద్దలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

